ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది:05.05.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశంలోని 20 కంటే ఎక్కువ రాష్ట్రాల్లో బీజేపీ-ఎన్డీఏ ప్రభుత్వాలు ఉన్నాయని, ప్రజలే దేవుళ్ళు అనేది బీజేపీ మంత్రమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

2. దేశంలో సమగ్ర పరిశోధన, ఆవిష్కరణల పర్యావరణ వ్యవస్థను నిర్మించేందుకు ప్రభుత్వం నిబద్ధతతో వుందని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తెలిపారు.

3. భారత్, జమైకా మధ్య అభివృద్ధి, సహకారం ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలకు కీలకమని విదేశీ వ్యవహారాల మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ పేర్కొన్నారు.

4. ఐపీఎల్ క్రికెట్ లో భాగంగా ఈ రోజు ఢిల్లీలో జరిగే మ్యాచ్ లో ఢిల్లీ కాపిటల్స్, చెన్నై సూపర్కింగ్స్ జట్లు తలపడతాయి.

------------------------------

**REV PM MODI - BJP**

దేశంలోని 20 కంటే ఎక్కువ రాష్ట్రాల్లో బీజేపీ-ఎన్డీఏ ప్రభుత్వాలు ఉన్నాయని, ప్రజలే దేవుళ్ళు అనేది బీజేపీ మంత్రమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తూ, ప్రజలు భారతదేశ ప్రజాస్వామ్యంపై, ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ స్ఫూర్తిపై నమ్మకం ఉంచారన్నారు. పార్టీ ప్రజల సేవకే అంకితమైందని, అందుకే ప్రజలు బీజేపీపై మరింత నమ్మకాన్ని ఉంచుతున్నారని చెప్పారు. బీజేపీ ఉన్న చోట సుపరిపాలన, అభివృద్ధి ఉంటాయని ప్రజలు గమనిస్తున్నారని ప్రముఖంగా ప్రస్తావించారు.

పశ్చిమ బెంగాల్‌లోని ప్రతి పౌరుడికి హామీ ఇస్తూ, రాష్ట్ర మెరుగైన భవిష్యత్తు కోసం బీజేపీ నిరంతరం కృషి చేస్తుందని చెప్పారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ ఉంటుందని, యువతకు ఉపాధి లభిస్తుందని, వలసలు ఆగిపోతాయని ,చొరబాటుదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

**S/B – PM MODI**

**NSD**

---------------------------

**AMIT SHAH-VICTORY**

బెంగాల్లో భయం పై ప్రజాస్వామ్యం  విజయం సాదించిందినని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. పశ్చిమ బెంగాల్, అస్సాం ,పుదుచ్చేరిలలో విజయాన్ని అందించినందుకు అక్కడి ప్రజలను అభినందించారు. ప్రధానమంత్రి  మోదీ నాయకత్వంలో గత పదేళ్లుగా ఎన్‌డిఎ ప్రభుత్వం సురక్షితమైన, శాంతియుత ,ప్రగతిశీల రాష్ట్ర నిర్మాణానికి చేసిన కృషికి అస్సాంలో VIJAYAM నిదర్శనమని అన్నారు. పుదుచ్చేరిలో మోదీ, ముఖ్యమంత్రి రంగస్వామిల సమర్థవంతమైన పాలనకు దక్కిన విజయమని అమిత్ షా పేర్కొన్నారు. కేరళలో ఎన్‌డిఎ ఓట్ల శాతం పెరిగినందుకు ఆ రాష్ట్ర ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ, వికసిత కేరళం విజన్ కోసం కేంద్రం కట్టుబడి ఉందన్నారు. అలాగే, తమిళ సంస్కృతిని కాపాడుతూ ఆ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ అపార ఆదరణ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు తమ సంకల్పాన్ని బలపరుస్తుందని సోషల్ మీడియాలో పోస్ట్లో  పేర్కొన్నారు.

**NSD**

---------------------------

**BJP PREZ-KALI BARI**

బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబిన్, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాతో కలిసి ఈరోజు న్యూఢిల్లీలోని సీఆర్ పార్క్‌లో ఉన్న కాళీ బారి మందిరంలో పూజలు నిర్వహించారు. అనంతరం నితిన్ నబిన్ మాట్లాడుతూ.... నిన్న అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన పశ్చిమ బెంగాల్‌తో సహా మరో నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంత ప్రజలకు అభినందనలు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ సంస్కృతి, వారసత్వాన్ని కాపాడుతూనే, దేశాన్ని అభివృద్ధి పథంలో

నడిపిస్తున్నారని కొనియాడారు.

**NSD**

**---------------------------**

**DAY JAISHANKAR-JAMAICA**

భారత్, జమైకా మధ్య **అభివృద్ధి, సహకారం ఇరు దేశాల మధ్య** ద్వైపాక్షిక సంబంధాలకు కీలకమని విదేశీ వ్యవహారాల మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ పేర్కొన్నారు. జమైకా విదేశీ మంత్రి కామినా జాన్సన్ స్మిత్‌తో జరిగిన భేటీలో డిజిటల్ పరివర్తన, క్రీడలు, డిజిటల్ చెల్లింపుల వంటి రంగాల్లో కుదిరిన ఒప్పందాల అమలుపై చర్చించారు.ముఖ్యంగా, కిట్సన్ టౌన్‌లో భారత్ అందించిన **1 మిలియస్ డాలర్ల** సహాయంతో పూర్తయిన గ్రామీణ జీవనోపాధి ప్రాజెక్టు విజయాన్ని ప్రస్తావించారు. ఈ ప్రాజెక్ట్ వేలాది మందికి ప్రయోజనం చేకూర్చిందని , అలాగే, హరికేన్ మెలిస్సా విపత్తు తర్వాత జమైకా పునర్నిర్మాణానికి భారత్ అండగా నిలిచిందని మంత్రి తెలిపరు. .భవిష్యత్తు ప్రణాళికల్లో భాగంగా, ఇండియా-కరీకామ్ భాగస్వామ్యం కింద జమైకాలో **ఆర్టిజస్ ఎంపవర్‌మెంట్ హబ్** ఏర్పాటుపై చర్చించామని,. ఈ చర్చలు అత్యంత సమగ్రంగా, ఫలప్రదంగా సాగాయని జైశంకర్ స్పష్టం చేశారు.

**S/B- DR S JAISHANKAR**

**NSD**

**---------------------------**

**GOYAL-MEETING**

కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ నిన్న న్యూఢిల్లీలో కీలక అధికారులతో సమావేశమై, భారతదేశ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల  పురోగతిని సమీక్షించారు. భారత నుండి మరిన్ని వ్యాపార సంస్థలు ఎగుమతులు చేసేలా ప్రోత్సహించడం ద్వారా, ప్రపంచ స్థాయి ఉత్పత్తులను ఎగుమతి చేయగల దేశ సామర్థ్యాన్ని వెలికితీసే మార్గాలపై చర్చించినట్లు సోషల్ మీడియాలో తెలిపారు.

**NSD**

**---------------------------**

**PRADHAN-RESEARCH**

దేశంలో సమగ్ర పరిశోధన ,ఆవిష్కరణల పర్యావరణ వ్యవస్థను నిర్మించేందుకు ప్రభుత్వం నిబద్ధతతో వుందని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తెలిపారు. ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన ఐఐటీ మద్రాస్ టెక్ సదస్సును ఉద్దేశించి ప్రసంగిస్తూ, ఆవిష్కరణ-ఆధారిత ఫలితాలను అందించేందుకు  భారత పరిశోధనా వ్యవస్థను మార్చవలసిన అవసరమ్ వుందన్నారు. . పరిశోధన అనేది సమాజానికి ప్రయోజనం చేకూర్చే స్పష్టమైన ఆవిష్కరణలకు దారితీయాలని , పరిశ్రమలు, స్టార్టప్‌లు , విద్యా సంస్థలకు వివిధ కార్యక్రమాల ద్వారా మద్దతు ఇవ్వడానికి పరిశోధన ,అభివృద్ధి కోసం ప్రభుత్వం లక్ష కోట్ల రూపాయలను కేటాయించిందని తెలిపారు.

**BYTE - DHARMENDRA PRADHAN**

**NSD**

**---------------------------**

**REV VIETNAM PREZ-VISIT**

వియత్నాం అధ్యక్షుడు టో లామ్ మూడు రోజుల అధికారిక పర్యటన నిమిత్తం ఈరోజు బీహార్‌లోని గయాకు చేరుకోనున్నారు. ఈ పర్యటనలో  టో లామ్ తో పాటు పలువురు మంత్రులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు, వ్యాపార ప్రతినిధి బృందం పాల్గొంటుంది. గయ పర్యటన అనంతరం సాయంత్రం న్యూఢిల్లీకి చేరుకుంటారు.

రేపు రాష్ట్రపతి భవన్ ప్రాంగణంలో టో లామ్‌కు ఘనస్వాగతం లభిస్తుంది. అనంతరం భారత ప్రధానమంత్రి  నరేంద్ర మోదీతో ద్వైపాక్షిక సంబంధాలపై విస్తృతంగా చర్చించనున్నారు. ప్రాంతీయ , అంతర్జాతీయ అంశాలతో పాటు పరస్పర ప్రయోజనాలపై ఇరువురు నేతలు చర్చలు జరుపుతారు. సాయంత్రం రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో వియత్నాం అధ్యక్షుడు భేటీ అవుతారు. గురువారం ముంబైని సందర్శిస్తారు. ఈ పర్యటన ఇరు దేశాల మధ్య కొత్త సహకార మార్గాల  తో పాటు, ద్వైపాక్షిక సంబంధాలను పెంపొందిస్తుందని విదేశీ వ్యవహారాల శాఖ ఆశాభావం వ్యక్తం చేసింది.

**NSD**

**---------------------------**

**RAGHAV CHADDHA-PREZ**

పంజాబ్‌లోని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తోందని ఆరోపిస్తూ బీజేపీ ఎంపీలు రాఘవ్ చద్దా, అశోక్ మిట్టల్, సందీప్ పాఠక్ రాజేంద్ర గుప్తాలు ఈరోజు రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముని కలిశారు.

అనంతరం రాఘవ్ చద్దా మీడియాతో మాట్లాడుతూ.. ఇటీవల పార్టీని వీడి బీజేపీలో చేరిన రాజ్యసభ ఎంపీలను లక్ష్యంగా చేసుకునేందుకు పంజాబ్ ప్రభుత్వం ప్రభుత్వ యంత్రాంగాన్ని వాడుకుంటోందని ఆరోపించారు. పంజాబ్ ప్రభుత్వం, ఆమ్ ఆద్మీ పార్టీలు కక్ష సాధింపు రాజకీయాలకు పాల్పడుతున్నాయని, ఈ పరిణామాలన్నింటినీ రాష్ట్రపతి దృష్టికి తీసుకెళ్లామని చద్దా తెలిపారు.

**NSD**

**--------------------------**

**AP-NAIDU ON WATER & AI**

అంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తాగునీటి సరఫరాకు ఎటువంటి అంతరాయం కలగకుండా చూడాలని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. నీటి సరఫరా వ్యవస్థలను బలోపేతం చేసేందుకు ప్రతి జిల్లాకు ఒక కోటి రూపాయల నిధులను విడుదల చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు. ప్రభుత్వ సేవలను అందించడంలో కృత్రిమ మేధస్సు వినియోగాన్ని విస్తరించాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చెప్పారు. ఏఐను సమర్థవంతంగా అమలు చేయడంలో మార్గనిర్దేశం చేసేందుకు నిపుణుల సలహా మండలిని ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. అలాగే, వివిధ రంగాలలో డ్రోన్ల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు వర్క్‌షాప్ నిర్వహించాలని సూచించారు.పెరుగుతున్న వేసవి ఉష్ణోగ్రతల దృష్ట్యా, సాంకేతిక వేదికల ద్వారా ప్రజల్లో ముందస్తు జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

**NSD**

**-------------------------**

## IMD-WEATHER

ఈరోజు దేశంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయ, తీరప్రాంత ఆంధ్రప్రదేశ్, జార్ఖండ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, సిక్కింలతో పాటు తమిళనాడు , పుదుచ్చేరిలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది .అదేవిధంగా, బీహార్, జార్ఖండ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్ , గంగానది పరివాహక పశ్చిమ బెంగాల్‌లోని కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.మరోవైపు, ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో ఈరోజు వేడి వాతావరణ పరిస్థితులు కొనసాగే అవకాశం ఉందని ఆ శాఖ పేర్కొంది.

**NSD**

---------------------------

## INDIAN AMERICANS-BJP

పశ్చిమ బెంగాల్‌లో బిజెపి సాధించిన విజయాన్ని అమెరికాలోని భారతీయ సంతతి నాయకులు స్వాగతించారు. ఇది రాష్ట్ర పరిపాలన, భద్రత , అభివృద్ధిలో ఒక చారిత్రాత్మక మలుపు అని కొనియాడారు. ప్రముఖ భారతీయ అమెరికన్ డాక్టర్ భరత్ బరాయ్ ఈ ఫలితాన్ని బెంగాల్ ప్రజల గొప్ప విజయంగా అభివర్ణించారు. ఓవర్సీస్ ఫ్రెండ్స్ ఆఫ్ బిజెపి అధ్యక్షుడు డాక్టర్ అడపా ప్రసాద్, బెంగాల్ , అస్సాం ప్రజలకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

**NSD**

---------------------------

## COUNTRIES CONDEMN IRAN ATTACK

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ పై ఇరాన్ జరిపిన దాడులను మధ్యప్రాచ్య దేశాలు , ప్రాంతీయ సంస్థలు తీవ్రంగా ఖండించాయి. ఈ దాడులు ప్రాంతీయ భద్రత , స్థిరత్వానికి ముప్పు కలిగించే

ప్రమాదకరమైన చర్యలని పేర్కొన్నాయి. సౌదీ అరేబియా యువరాజు , ప్రధానమంత్రి మొహమ్మద్ బిన్ సల్మాన్, యూఏఈ అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్‌తో ఫోన్‌లో మాట్లాడి, ఈ దాడులను ఖండించారు.

**NSD**

---------------------------

**IPL CRICKET**

ఐపీఎల్ క్రికెట్ లో భాగంగా ఈ రోజు ఢిల్లీ లోని అరుణ్జైట్లీ స్టేడియం లో రాత్రి 7 గంటల 30 నిమిషాలకు జరిగే మ్యాచ్ లో ఢిల్లీ కాపీటల్స్, చెన్నై సూపర్కింగ్స్ జట్లు తలపడతాయి.

ఇక నిన్న రాత్రి ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌పై ముంబై ఇండియన్స్ ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించింది. లక్నో నిర్దేశించిన 229 పరుగుల లక్ష్యాన్ని ముంబై ఇండియన్స్ 18.4 ఓవర్లలోనే నాలుగు వికెట్లు కోల్పోయి ఛేదించింది.

**NSD**

**---------------------------**

**TRIPTI MP-I 05-05-2026**

**GOYAL-MEETING**

Union Commerce and Industry Minister Piyush Goyal held a review meeting with key officers and chief negotiators to assess the progress of India's Free Trade Agreements in New Delhi yesterday. In a social media post, Mr Goyal said, during the meeting, they discussed ways to encourage more businesses to export from India, further unlocking the country's potential to export world-class products. They also explored avenues to strengthen India's position in global value chains.

**PRIYA/0740**

**TRIPTI MP-I 05.05.2026**

**AP-NAIDU ON WATER & AI**

Chief Minister N Chandrababu Naidu directed officials to ensure uninterrupted drinking water supply in the state. He instructed the Chief Secretary to release one crore rupees to each district to strengthen water supply systems. During a review meeting at Secretariat yesterday, the Chief Minister also approved measures to simplify vehicle registration processes. He gave green signal to designate vehicle dealers as additional registration authorities, ensuring that vehicle registrations are completed within 24 hours. The Chief Minister emphasised the need to expand the use of Artificial Intelligence (AI) in delivering government services. He proposed the constitution of an expert advisory council to guide effective AI adoption. He also suggested a workshop to promote the use of drones across sectors. In view of rising summer temperatures, the Chief Minister directed officials to create awareness among people on precautionary measures using technology platforms. He instructed that drinking water, buttermilk and ORS packets be distributed in heatwave-prone areas with the cooperation of voluntary organisations.

**ALLU MURALI/VIJAYAWADA/ MAIL/ 0705**

**TRIPTI** **MP-I**
**05-05-2026**

**IMD-WEATHER**

The India Meteorological Department has forecast heavy rainfall across several parts of the country today. According to the IMD, heavy showers are likely over Arunachal Pradesh, Assam, Meghalaya, coastal Andhra Pradesh, Jharkhand, Odisha, sub-Himalayan West Bengal, Sikkim, as well as Tamil Nadu and Puducherry.

Thunderstorms accompanied by lightning are also likely over parts of northern states including, Bihar, Jharkhand, Odisha, Chhattisgarh, Andhra Pradesh, Madhya Pradesh, and Gangetic West Bengal during the day.

Meanwhile, hot and humid weather conditions are expected to persist today over parts of Andhra Pradesh.

**PRIYA/0658**

**TRIPTI** **MP-I**
**05.05.2026**
**AMIT SHAH-VICTORY**

Senior BJP leader and Union Home Minister Amit Shah has hailed party's win in West Bengal, Assam and Puducherry. He commended the Bengal win as the people's reply against fear, appeasement, and those who shelter infiltrators. Mr Shah congratulated the people of Assam for a historic hat-trick mandate. He termed it a strong endorsement of the tireless efforts by the NDA government over the last 10 years under Prime Minister Narendra Modi's leadership to build a secure, peaceful and progressive state. Mr. Shah said in a social media post that the boundless affection and cooperation is strengthening their resolve to deliver even better services to people and fulfil their hopes and aspirations.

Expressing gratitude to people in Puducherry for a second consecutive poll victory in the Union Territory, Mr. Shah said this mandate is a victory of the politics of performance delivered under the visionary leadership of Mr. Modi and Chief Minister N Rangasamy.

He also expressed gratitude to the people of Kerala for giving the NDA an increased vote share in the southern state. Mr. Shah said, the Modi government remains committed to the vision of Vikasita Keralam and will continue to work towards it.

The Minister also thanked the people of Tamil Nadu adding that the NDA government at the Centre remains committed to the development of Tamil Nadu and will continue to work towards strengthening Tamil culture and pride.

**<<>>KAUMUDEE/PTI/0750**

**SWATI** **DP-I**
**05-05-2026**

**REV VIETNAM PREZ-VISIT**

Vietnam President, To Lam is arriving **at Gaya in Bihar today** on a three-day State Visit to India. He will be accompanied by a high-level delegation comprising several Ministers and senior officials of the Government of Vietnam along with a strong business delegation**. The Vietnamese President will arrive in New Delhi later in the day.**

**Tomorrow, President To Lam will be accorded a ceremonial**

**welcome at the forecourt of Rashtrapati Bhawan. Later, Prime Minister Narendra Modi will hold wide-ranging discussions with President To Lam across the spectrum of bilateral relations as also on regional and global issues of mutual interest. President Droupadi Murmu will hold a meeting with President To Lam in the evening.** Other Indian dignitaries are also expected to call on President To Lam. On Thursday, President To Lam will visit Mumbai.

The External Affairs Ministry said, this will be President To Lam's first State Visit to India, after being elected as the President of Vietnam last month. Our correspondent reports that India and Vietnam share historical and civilisational ties, which have steadily deepened over the years. President To Lam's visit coincides with the special occasion of the two countries marking the 10th anniversary of the elevation of relations to a Comprehensive Strategic Partnership. The engagement between leaders is expected to provide fresh momentum to the robust bilateral relations and open new avenues for cooperation between India and Vietnam. <><><>

**PRIYA/0954 HRS**

**SWATI DP-I**
**05-05-2026**

**PRADHAN-RESEARCH**

Union Education Minister Dharmendra Pradhan has reiterated the government's commitment to building a strong research and innovation ecosystem in the country. Addressing the IIT Madras Tech Summit in New Delhi today, Mr Pradhan emphasized the need to transform India's research ecosystem to deliver innovation-driven outcomes. He said research should not remain limited to PhD theses and academic publications, but must lead to tangible innovations that benefit society. He added that the government has allocated one lakh crore rupees for research and development to support industry, startups, and academic institutions through various initiatives.

**(BYTE - DHARMENDRA PRADHAN)**

The Minister said India has emerged as a growing innovation hub, with the number of startups increasing from a few hundred to over two and a half lakh in recent years. He noted that many successful startups and unicorns are emerging from academic campuses. Referring to India's progress in the Global Innovation Index, Mr Pradhan said the country has improved its ranking from 81st to 38th, reflecting its growing strength in frontier research.

<><><>

**DIPENDRA/1038 HRS**

**SWATI DP-I**
**05-05-2026**

**DAY JAISHANKAR-JAMAICA**

External Affairs Minister Dr. S. Jaishankar today said that development cooperation remains a key pillar of the partnership between India and Jamaica. Dr. Jaishankar was addressing the media after his meeting with Jamaican Foreign Minister Kamina Johnson Smith and other Cabinet members. The External Affairs Minister said, the talks were comprehensive and substantive, covering the full spectrum of bilateral ties and identifying new avenues to further strengthen cooperation. He noted that both countries signed several important agreements and discussed the effective implementation of recently concluded MoUs in areas such as digital transformation, cultural exchange, sports, and digital payments to ensure tangible outcomes on the ground.

Dr. Jaishankar also highlighted the successful completion and handover of the rural livelihoods improvement project in Kitson Town in March this year. He said the project was implemented with India’s assistance of one million dollars under the India-UN Development Partnership Fund. The Minister noted that the initiative has directly benefited over 200 individuals and had a wider positive impact on thousands in the Kitson Town community. He added that India is proud to support Jamaica’s recovery and reconstruction following Hurricane Melissa.

Dr. Jaishankar further said, India and Jamaica are currently discussing the feasibility of establishing an Artisan Empowerment Hub in Jamaica as part of India’s commitment under the India-CARICOM Development Partnership.
<><><>

**S/B- DR S JAISHANKAR**

**PRIYA/1055 HRS**

**SWATI** **DP-I**
**05-05-2026**

**RAGHAV CHADDHA-PREZ**

BJP MPs Raghav Chadha, Ashok Mittal, Sandeep Pathak, and Rajendra Gupta today met President Droupadi Murmu at Rashtrapati Bhavan to express concern over the alleged misuse of state machinery by the AAP-led government in Punjab.

Speaking to reporters after the meeting, Raghav Chadha accused the AAP-led Punjab government of using state machinery to target Rajya Sabha MPs who recently quit the party and joined the BJP. He alleged that the Punjab government and the Aam Aadmi Party, driven by a spirit of revenge, are engaging in vendetta politics. Mr. Chadha said they apprised the President of these developments and conveyed their concerns.

**(BYTE-RAGHAV CHADDHA)**

**ANAND/DIPENDRA/1137**

**SWATI** **DP-I** **05-05-2026**

**BJP PREZ-KALI BARI**

BJP President Nitin Nabin, along with Delhi Chief Minister Rekha Gupta, today offered prayers at the Kali Bari Mandir in CR Park in New Delhi. Later, speaking to reporters, Mr. Nabin congratulated the people of West Bengal, four other states, and a Union Territory where Assembly election results were declared yesterday. He said, Prime Minister Narendra Modi is steering the nation on the path of development while preserving its culture and heritage. The BJP President expressed confidence that West Bengal's cultural legacy can be best advanced under Prime Minister Modi's leadership. He also wished for peace and prosperity across all states.

Delhi BJP President Virendra Sachdeva and party MP Bansuri Swaraj also offered prayers at the Kali Bari Mandir.

**ANAND/1130**